ఐదేళ్లలో ఇదే అధమం.!

హెచ్ఎల్సికి ఆగిన నీరు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ అనంతపురం జిల్లాకు ప్రధాన సాగునీటి వనరుగా ఉంది. ఈ కాలువకు ఈ ఏడాది గడిచిన ఐదేళ్లలో అతి తక్కువ నీళ్లు వచ్చాయి. సాధారణంగా జనవరి మాసం వరకు వచ్చే నీరు ఈసారి నవంబర్‌లోనే ముగిశాయి. 15.926 టిఎంసిల నీటితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 2018-19 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఏటా తుంగభద్ర నీరు ఆశాజనకంగానే జిల్లాకు వస్తూ వచ్చింది. ఈ సంవత్సరం ఎగువ భాగమైన కర్నాటకలోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ వర్షాలు సరిగారాని కారణంగా తుంగభద్ర డ్యామ్‌కు నీరు చాల తక్కువగా నీరొచ్చింది. అంతక మునుపు ఏడాది తుంగభద్ర డ్యామ్‌కు వచ్చిన నీరు 598.60 టిఎంసిల నీరు వర్షాల మూలంగా వచ్చింది. ఈ సంవత్సరం జూన్ నుంచి ఇప్పటి వరకు కలుపుకున్నా మొత్తం డ్యామ్‌కు చేరిన నీరు కేవలం 113.53 టిఎంసిలు మాత్రమే. డ్యామ్‌కు చేరిన పది సంవత్సరాల సగటుతో పోల్చినా చాలా తక్కువ నీరు వచ్చాయి. పది సంవత్సరాల సగటు తుంగభద్ర డ్యామ్‌కు 280.68 టిఎంసిలుంది. ఈ సంవత్సరం అందులో అంటే 140 టిఎంసిలు కూడా రాలేదు. దీంతో ఈ ప్రభావం అటు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ, ఇటు తుంగభద్ర దిగువ ప్రధాన కాలువ రెండింటిపైనా పడింది. తుంగభద్ర డ్యామ్‌కు ఈ ఏడాది జూన్‌లో జరిగిన వాటర్ రివ్యూ మీటింగ్‌లో వర్షాలు ఈ ఏడాది తగ్గినా కనీసం 170 టిఎంసిల నీరైనా వస్తుందని సీజన్‌కు ముందు ఇంజనీర్లు అంచనా వేశారు. ఆ మేరకు జిల్లాకు వచ్చే తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు 26.828 టిఎంసిల నీరు ఇవ్వొచ్చని అంచనా వేశారు. ప్రధానంగా వర్షాలొచ్చే ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో తగినంత వర్షపాతం రాలేదు. దీంతో అక్టోబర్ 5వ తేదీన రెండవ వాటర్ రివ్యూ కమిటీ మీటింగ్‌లో నీటి లభ్యత ఆధారంగా లెక్కించి తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు 16.097 టిఎంసిలకే పరిమితం చేశారు.

నీటిని తీసుకునేందుకు ఆటంకాలు

హెచ్ఎల్సి నీటిని పూర్తి స్థాయిలో తీసుకోవడానికి అనేక ఆటంకాలు, సమస్యలొచ్చాయి. నీరు విడుదలైన తొలి రోజుల్లో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ గండ్లుపడటంతో మధ్యలో ఆపాల్సి వచ్చింది. ఆ రకంగా ఆపిఆపి తీసుకుంటూ పోవడంతో ఈ ఏడాది 15.926 టిఎంసిలతోనే నీటిని సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ డ్యామ్‌లలో నీటి మట్టం 15 టిఎంసిలకు తగ్గిపోవడంతో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు నీరు తుంగభద్ర డ్యామ్‌లో అందే పరిస్థితి లేదు. దీంతో జిల్లాకు రావాల్సిన నీరు ఆగిపోయింది.

ఐదేళ్లలో అధమం..!

గడిచిన ఐదేళ్లలో చూసినప్పుడు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు నీరు తక్కువగా ఈసారి వచ్చింది. 2016-17 సంవత్సరంలో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు వచ్చిన నీరు 10.731 టిఎంసిలు మాత్రమే. ఆ తరువాత 2017-18 సంవత్సరంలో 17.476 టిఎంసిలొచ్చాయి. 2018-19 సంవత్సరంలో 23.149 టిఎంసిలు, 2019-20 సంవత్సరంలో 27,134 టిఎంసిలు నీరొచ్చింది. గతేడాది అంతకు మునుపు ఏడాది అయితే గరిష్టంగా నీరొచ్చింది. 2020-21 సంవత్సరంలో 36.50 టిఎంసిలు రాగా, 2022-23 సంవత్సరంలో 36.50 టిఎంసిల నీరొచ్చింది. ఈ రెండు సంవత్సరాల్లోనూ జిల్లాలోనూ మంచి వర్షాలు రావడంతో ఎప్పుడూలేనంతగా జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పొంగి ప్రవహించాయి. సుమారు వంద టిఎంసిల వరకు నీరు నదిలో వృథాగా పోయింది. ఈ ఏడాది వర్షాల్లేకపోవడంతో ప్రాజెక్టుల్లోనూ నీరులేక వెళవెళపోతున్నాయి. ఆయకట్టు రైతుల్లోనూ ఆందోళన నెలకొంది.

మీటర్ల ఏర్పాటు వేగవంతం..!

రైతులపై విద్యుత్ భారాల పిడుగు వేగవంతం అయ్యింది. వ్యవసాయ బోరుబావులకు మీటర్లు బిగించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం చకచకా అమలు చేయించేస్తోంది. శ్రీసత్యసాయి జిల్లా అగళి మండలంలో మోటార్లుకు మీటర్లు బిగించే కార్యక్రమానికి విద్యుత్ అధికారులు శ్రీకారం చుట్టారు. రైతులు మీటర్లను ఏర్పాటు చేయొద్దని వారిస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకుండా వాటిని బిగించేసి వెళు_న్నారు. సోమవారం ఒక్క రోజే పి.బ్యాడిగెర పంచాయతీ కెంకర గ్రామంలో 16 మీటర్లను ఏర్పాటు చేశారు.



- ◆ వ్యవసాయ బోరుబావులకు మీటర్లు
- ◆ చకచకాకానిచ్చేస్తున్న అధికారులు
- ◆ అగళి మండలం పి.బ్యాడిగెరలో ఒకే రోజు 16 ఏర్పాటు
- ◆ రైతులు వారించినా పట్టించుకోని అధికారులు
- ◆ ప్రభుత్వం నిర్ణయం అంటూ సమాధానం

ప్రజాశక్తి-అగళి

పి.బ్యాడిగెర పంచాయతీ కెంకర గ్రామానికి సోమవారం ఉదయం విద్యుత్ అధికారులు వెళ్లారు. వ్యవసాయ పొలాల వద్దకెళ్లి బోరుబావులకు మీటర్లను బిగించే కార్యక్రమాన్ని చేపట్టారు. కెంకర గ్రామంలో ఒక రోజులోనే 16 మీటర్లను బిగించేసి వెళ్లారు. చాలా మంది రైతులు పొలాల వద్ద లేకున్న సమయంలో వీటిని బిగించారు. కొంత మంది రైతులకు ఫోన్లు చేసి పొలాల వద్దకు పిలిపించారు. మీటర్లు బిగించొద్దు అంటూ రైతులు విద్యుత్ అధికారులను అడ్డుకున్నా వారు వినలేదు. ప్రభుత్వం, పైఅధికారుల నుంచి వచ్చిన ఆదేశం అంటూ రైతులు రంగనాథ్, శివన్న, లక్ష్మిదేవమ్మ, సన్నచిక్కన్న, తోపన్నతో పాటు 16 మంది పొలాల్లో వ్యవసాయ బోరుబావులకు మీటర్లను బిగించారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మీటర్లను తీసుకుని వచ్చి బిగించేశారు. విద్యుత్ అధికారుల వద్ద ఏ రైతుల పొలాలకు మీటర్లు బిగించాలనే జాబితా మొత్తం ఉంది. సోమవారం నాడు అగళి మండలం పి.బ్యాడిగెర పంచాయతీ కెంకర గ్రామానికి వచ్చిన అధికారుల వద్ద మీటర్లు బిగించాల్సిన రైతుల జాబితా మొత్తం ఉంది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల నెంబర్ ప్రకారం మీటర్లును బిగించేలా ఉన్నతాధికారుల నుంచి రైతుల పేర్లతో జాబితా వచ్చినట్లు విద్యుత్ అధికారులు చెబుతున్నారు. దాదాపు మండలంలోని అన్ని గ్రామాలకు ఇలాంటి జాబితా ఉన్నట్లు వారు చెబుతున్నారు.

విద్యుత్ కనెక్షన్ కట్ అవుతుందంటూ బెదిరింపులు..

వ్యవసాయ బోరుబావులకు మీటర్లు బిగిస్తున్న సమయంలో పలువురు రైతులు విద్యుత్ అధికారులను నిలదీశారు. మీటర్లు వద్దంటూ వారించారు. అయినా విద్యుత్ అధికారులు వినలేదు. మీటర్లు బిగించుకోకుంటే విద్యుత్ కనెక్షన్ కట్ అవుతుంటూ బెదిరించారు. దీంతో రైతులు భయాందోళనకు గురయ్యారు. పంటలు చేతికొచ్చే సమయంలో విద్యుత్ కనెక్షన్ తొలగిస్తే తీవ్రంగా నష్టపోతామని భావించి పలువురు రైతులు ఏమీ చేయలేక నిస్సాహాకస్థితిలో ఉండిపోయారు.

వ్యవసాయ బోరుబావులకు ఏర్పాటు చేసిన మీటర్లను చూపుతున్న రైతులు లక్ష్మిదేవమ్మ, రంగనాథ్

రైతుకు ఉరితాడు

వ్యవసాయ బోరుబావులకు మీటర్లు బిగించడం అంటే రైతులకు ఉరితాడు బిగించడమే. ఇప్పటికే వర్షాభావంతో పంటలు లేక తీవ్ర దుర్భిక్షంలో ఉన్నాం. ఉన్న కొద్ది పాటి నీటి వనరులతో బోరుబావుల కింద పంటలు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు సహకరించాల్సి పోయి ఇలా వ్యవసాయ బోరుబావులకు మీటర్లు బిగించడం అత్యంత దుర్మార్గమైన చర్య. ప్రభుత్వం తక్షణం దీనిపై స్పందించి బోరుబావులకు మీటర్లు బిగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

రంగనాథప్ప, చిక్కరాజు, అంజినప్ప, రైతులు, పి.బ్యాడిగెరపంచాయతీ, కెంకర గ్రామం.

దుర్మార్గమైన ప్రభుత్వం

రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయ బోరుబావులకు మీటర్లు బిగించి అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను కనుమరుగు చేసే కుట్ర చేస్తున్నారు. ఇప్పటికే తీవ్ర కరువులో ఉన్న రైతులు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి వస్తే మరింత సంక్షోభంలో కూరుకుపోతారు. వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించి మారుమూల మండలం అయిన అగళిలో మీటర్లు బిగించే కార్యక్రమాన్ని చేస్తోంది. తక్షణం మీటర్లు బిగించే కార్యక్రమానికి స్వస్తి పలకాలి. లేకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు.

ఉమేష్, జెడ్పీటీసీ, అగళి మండలం

స్పందన అర్జీలపై నిర్లక్ష్యం వద్దు : కలెక్టర్

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీదారులపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వాటికి పరిష్కారం చూపాలని కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, సిపిఓ విజయ్ కుమార్, గ్రామ వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ శివారెడ్డి తదితరులతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పారదర్శకంగా విచారణ చేసి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారుడు సంతప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు.

పనులను వేగవంతంగా పూర్తి చేయండి

గ్రీవెన్స్ అనంతరం కలెక్టర్ అన్ని మండలాల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, గహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఆడుదాం ఆంధ్ర, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలన్నారు. పంచాయతీరాజ్ కింద చేపట్టిన గ్రామ సచివాలయాలు, 22 రైతు భరోసా కేంద్రాలు, 10 వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పిఆర్ డిఈ మాట్లాడుతూ వారంలోపు భవన నిర్మాణ పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని సమాధానం ఇచ్చారు. అర్బన్ ప్రాంతాల్లో ఎక్కువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని వచ్చే గురువారం నాటికి పనుల్లో పురోగతి కనిపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా 100 శాతం అభివద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. మంగళవారం నాడు ఎన్నికలకు సంబంధించిన పరిశీలకులు జిల్లాకు రానున్నారని ఎన్నికలకు సంబంధించిన నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారులు డిప్యూటీ తహశీల్దార్లు మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సమావేశంలో పాల్గొనాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ఈ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్‌వి.కృష్ణారెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చాంద్‌బాషా, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

సమస్యను అధికారికి వివరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

ప్రజాశక్తి - సోమందేపల్లి

ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ డిమాండ్ చేశారు. కరువు సహాయక చర్యలు చేపట్టాలన్న డిమాండ్‌తో సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఇంతియాజ్ మాట్లాడుతూ గతంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 28 లక్షల హెక్టార్ల వేరుశనగ సాగు అవుతుండేదని ప్రస్తుతం సాగు విస్తీర్ణం 3.75 లక్షల హెక్టార్లకు దిగజారడం శోచనీయమన్నారు. రాబోయే ప్రమాదానికి ఇది సూచికగా కనిపిస్తుందని హెచ్చరించారు. సత్య సాయి జిల్లాలో 32 మండలాల గాను కేవలం 22 మండలాలనే కరువు మండలాలకు గుర్తించడాన్ని చూస్తే రైతుల పట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్ష ఏపాటితో అర్థమవుతుందన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వేరుశెనగ తో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుచేసిన రైతులు నష్టపోయారన్నారు. ప్రతి సంవత్సరం రైతు నష్టపోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే జగన్ కరువు సహాయక చర్యలు చేపట్టడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. రైతులు పెట్టిన పెట్టబడి కూడా తిరిగి రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం మాటలతో కాకుండా చేతలతో రైతులను , వ్యవసాయ కూలీలను ఆదుకునే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల అన్ని రకాల అప్పులు మాఫీ చేసి, ఎకరానికి 40 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని హంద్రీనీవా కాలువ ద్వారా అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చి రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ ద్వారా 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు కూలి చెల్లించి వలస కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినితిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య , సిపిఎం స్థానిక నాయకులు వెంకటేశులు, మాబు, శ్రీకాంత్, కొండా వెంకటేశులు, రవి, రామకృష్ణప్ప, శీలానారాయణస్వామి, బెస్త కిష్టప్ప, కుమ్మరి కిష్టప్ప, రామాంజనేయులు, నజీర్, ఆనందప్ప పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులను అందజేస్తున్న అధికారులు, తదితరులు

కార్గో కస్టమర్లకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

కార్గో డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాలలో భాగంగా ధర్మవరం డిపో పరిధిలోనికస్టమర్లకు ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన్ సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. అక్టోబరు 26 నుంచి ఈనెల 15వతేదీ వరకు డోర్ డెలివరీ పార్సెల్ బుక్ చేసిన కస్టమర్లకు ప్రముఖ వ్యాపార వేత్తలు మాంగల్య సిల్క్ అధినేత జింకానాగభూషణ, జింకాగిరి, జింకా పురుషోత్తం ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్గో ఎటిఎం మోతీలాల్‌నాయక్ సమక్షంలో లక్కీడ్రా తీసి నలుగురిని ఎంపికచేశారు. వీరికి మాంగల్యసిల్క్స్ యజమానులతో బహుమతులు ప్రదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, ఆఫీసు సూపరింటెండెంట్ ప్రేమ్‌కుమార్, సెక్యూరిటీ హెడ్ గార్డ్ రామాంజినేయులు, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగార్జునరెడ్డి, డిపో కార్యదర్శి ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - గుడిబండ

మండల పరిధిలోని మోపురు గుండు గ్రామంలో వెన్నెల గ్రామ సంఘం ఆధ్వర్యంలో గృహహింస, బాల్యవివాహాలు, రక్తహీనత, ఆడపిల్లల విద్య, తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మహిళా సంఘాల సభ్యులచే ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం ముత్యాలప్ప, మార్గదర్శి క్లస్టర్ సిసి శ్రీధర్, ఆదర్శ మండల అధ్యక్షురాలు తిప్పమ్మ, గ్రామ సంఘం సభ్యులు, యానిమేటర్ సురేష్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయం కోసం ఎస్పీకి వినతి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

తన కుమార్తె మతికి కారకులైన వారికి తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని మృతురాలు తండ్రి సోమవారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఓబుల దేవర చెరువు మండలం పగడాల వారి పల్లికి చెందిన లగ్గినేని చలపతి అనే అతనికి ఇరువురు ఆడ సంతానం. ఇద్దరికీ వివాహాలు చేసి, అత్తవారిళ్లకు పంపారు. కాగా తన చిన్న కుమార్తె లావణ్య అనే అమ్మాయిని తనకల్లు మండల కేంద్రంలోని కోట రామకృష్ణ కుమారుడు కోట సోమశేఖర్‌కు ఇచ్చి వివాహం చేశాడు. వివాహం అయిన తర్వాత వారికి ఒక కుమారుడు కలిగాడు. ప్రస్తుతం లావణ్య ఐదు నెలల గర్భిణి. అయితే పెళ్లి జరిగిన నాటి నుంచి కూడా అదనపు కట్నం కోసం అల్లుడు సోమశేఖర్, అతని తల్లిదండ్రులు తమ్ముడు లావణ్యను వేధించేవారు. విషయంపై లావణ్య తన అక్కకు తెలిపింది. విషయం తండ్రి వరకు రావడంతో సర్దుకొని వెళ్లాలని తన కుమార్తెకు చెప్పాడు. అయితే ఈనెల 19వ తేదీన లావణ్య చనిపోయిందంటూ సోమశేఖర్ తన మామకు ఫోన్ చేసి చెప్పాడు. అయితే వారు తనకల్లుకు వెళ్లి పరిస్థితి చూసినప్పుడు లావణ్య శరీరంపై గాయాలు ఉన్నట్లు గుర్తించినట్లు మృతురాలి తండ్రి చలపతి వాపోయారు. ఈ విషయంపై పోలీసు స్టేషన్ కు వెళ్లి తన అల్లుడు, వారి కుటుంబ సభ్యులపై ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదని విమర్శించారు. పైగా తన కుమార్తె ప్రవర్తన సరిగాలేదని, కావాలనే నీ కూతురు చనిపోయిందని కేసులు పెట్టుకోకుండా బయట పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేసుకొని ఆమేరకు సమస్య పరిష్కరించుకోవాలని సిఐ ఉచిత సలహా ఇచ్చారని బాధితుడు ఆరోపించారు. తమకు డబ్బు అవసరం లేదని న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ విషయంలో తగిన న్యాయం చేయాలని బాధితులు జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు.

కాంగ్రెస్‌కు పూర్వవైభవం : రఘువీరా

ప్రజాశక్తి మడకశిర

తెలంగాణతో సహా ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ విజయభేరి సాధిస్తుందని సిడబ్ల్యుసి మెంబర్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. తనకున్న సమాచారం ప్రకారం తెలంగాణలో స్పష్టమైన మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే మొదటి దశ కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని రెండవ దశగా ఐదు రాష్ట్రాల్లో విజయం సాధించిన తర్వాత ఢిల్లీలో మూడవ దశ ఏమి చేయాలో ఆలోచిస్తామని చెప్పారు. బిజెపిని నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఆయన వ్యాఖ్యానించారు.

విద్యార్థిని అభినందిస్తున్న యశోద పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్

అంతర్జాతీయ పోటీలకు 'యశోద' విద్యార్థి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

అంతర్జాతీయ టార్గెట్‌బాల్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థి ఎంపికైనట్టు యశోద పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ ఆచారి గత నెల 10వతేదీన తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థి డిసెంబరు 7వతేదీనుంచి 11వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో జరిగే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈసందర్భంగా విద్యార్థిని పాఠశాలలో డైరక్టర్‌తో పాటు ప్రిన్సిపల్ అనూప్, వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్, మణికంఠ, శీన, వన్నూరుస్వామి, ఉపాధ్యాయులు అభినందించారు.

టిడిపి హయాంలోనే అభివృద్ధి : కందికుంట

ప్రజాశక్తి కదిరి అర్బన్

కదిరిలో టిడిపి హయాంలోనే అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్యే, ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డికి ఛాలెంజ్ సెల్ఫీ విసిరిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంగా విద్యార్థులకు స్టేడియం ఉండాలనే ఆలోచనతో 12 సంవత్సరాల క్రితం సి ఆర్ సి ఇండోర్ స్టేడియం నిర్మించామన్నారు. ఆ స్టేడియంలో క్రీడలలో శిక్షణ పొంది జాతీయస్థాయిలో క్రీడల్లో పాల్గొనడం గర్వంగా ఉందన్నారు. వైసిపి నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరనిన్నారు. కదిరి నియోజకవర్గం అభివృద్ధిపై సవాల్‌కు సిద్ధమన్నారు.

యుటిఎఫ్ మండల కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి - నల్లచెరువు

మండల కేంద్రంలోని ఎన్జీవో హోంలో సోమవారం జరిగిన సమావేశంలో యుటిఎఫ్ మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి. శ్రీనివాసులు ఎన్నికల అధికారిగా, సి. తాహిర్ వలి, పర్యవేక్షకులుగా వ్యవహరించి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఎస్ మహబూబ్‌బాషా, అధ్యక్షులుగా ఎల్. రవివర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా టివి. ఎన్. రమేష్ బాబు, ఎంజి. సుగుణ, ప్రధాన కార్యదర్శిగా బి సంపత్ కుమార్ నాయక్, కోశాధికారిగా ఎస్. రూపీ, జిల్లా మహాసభ ప్రతినిధిగా ఎస్. నజీర్‌బాషా, వేణుగోపాల్, పిఎండి రియాజ్, కార్యదర్శులుగా ఎస్. ఇర్ఫాన్ భాష, లక్ష్మీనారాయణ, రమేష్ నాయక్, సి. మహేంద్ర, మధుసూదన్ రావును ఎన్నుకున్నారు. అదే విధంగా ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎం. ఆజంబాషా, సభ్యులుగా ఎం వెంకటరామిరెడ్డిని ఎన్నుకున్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని జగరాజుపల్లి మంగళకర జూనియర్ కళాశాల విద్యార్థులతో ఆయన ముఖాముఖి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రతి విద్యార్థి ప్రకృతి విశిష్టతను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి గాండ్లపెంట

మండలకేంద్రంలో స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహశీల్దార్ హమీద్‌బాషాకు సోమవారం అందజేశారు. మండల కేంద్రం సమీపంలో ఉన్న చిన్నమిట్ట వద్ద జగనన్న కాలనీ దాదాపు 138 గృహాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. కాలనీ జాతీయ రహదారికి పక్కనే ఉండటంతో ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు.

ఇళ్లస్థలాలు ఇప్పించండి

బత్తలపల్లి : తాము బత్తలపల్లిలోనే నివాసముంటున్నామని తమకు ఇళ్లు లేవని అధికారులు స్పందించి ఇళ్ల స్థలాలు ఇప్పించాలని పలువురు మహిళలు కోరారు. ఈ మేరకు వారు స్థానిక తహశీల్దార్ యుగేశ్వరిదేవికి తమ సమస్యను విన్నవించారు. స్పందన కార్యక్రమాన్ని ఎంపీపీ బగ్గిరి త్రివేణి పర్యవేక్షించారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి
O.S.NO:182/2018
కోర్టు నోటీసు

Between:
ఆంధ్ర బ్యాంక్ (భారత ప్రభుత్వ సంస్థ), హైదరాబాద్‌లోని కోటీలో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉంది, కదిరిలో దాని బ్రాంచ్ కార్యాలయాల్లో ఒకటి, దాని శాఖ ప్రాతినిధ్యం వహిస్తుంది. ...వాది

మరియు

To,
G.శ్రీవాని W/o G.నారాయణ రెడ్డి, కటారుపల్లి క్రాస్ గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...ప్రతివాది

పై కేసులో ప్రతివాది అయిన నీకు తెలియజయడం ఏమనగా పై దావాలో నీ హాజరు నిమిత్తం 04/12/2023 న పై కోర్టు నందు వాయిదా వేసినారు. సదరు తేదిన నీవు వ్యక్తిగతముగా గానీ లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై పై దావాలో నీకు అభ్యంతరం ఉన్న యెడల తెలియ పరచవలెను. లేని యెడల నీ పరోక్షమున సదరు దావాలో కోర్టు వారు ఉత్తర్వులు చేయుదురని ఇందుమూలముగా తెలియపరచడం అయినది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:04/12/2023
స్థలం:కదిరి

N.Sathyanarayana Gupta, B.Sc., BL.,
వాదిపరం న్యాయవాది, కదిరి.

In the Court of the Senior Civil Judge Penukanda
I.A.393/23 I.A.564/14 in O.S.33/2008

Between:
Mallimeddigon Venkataramadu Sannayappa died by L.Rs Thippamma and others ...Petitioners/Plaintiffs
And
Chian Ramappagani Rami Reddy and others ...Respondets/ Defendants

పై నెంబరు దావాలని I.A.393/23 లోని 50వ ప్రతివాదికి నోటీసు

To
D.Sarojama (R:50) W/o Late Govinda Reddy Ammavaru palli Back Side of Canara Bank Ammavaru palli, Penukonda Mandalam.

ఇందుమూలముగా నీకు తెలియజేయడము ఏమనగా పై నెంబరు దావాలోని I.A.564/19 లోని 29వ ప్రతివాది చనిపోయినందున అతని వారసులుగా నిన్ను చేర్చుటకు గాను I.A.393/23 అర్జీని దాఖలు చేసినారు. సదరు విషయములై నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల నీవు 04/12/2023వ తేదిన ఉదయం 10:30 గం॥లకు ఖుద్దున గానీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ వాదనను కోర్టు వారికి తెలుపుకోవలయును. లేని యెడల నీ పరోక్షమందు పై అర్జీని తీర్మానము చేయుదురని యిందుమూలముగా నీకు తెలియజేయడమైనది.

(By order of the court)

G.MADANAMOHAN REDDY,
Advocate, Penukonda, Cell:9440787100

In the court of the Hon'ble District Judge:Ananthapuramu
G.W.O.P.70/2023
(In The Matter Of obtaining Permission to Mortgage the Property of Minor)

Between:
B.Renuka Kumari W/o Late Banoth Krishna Murthy Naik, R/at D.No:2A-247, Enumalavaripalli Village, Mudigubba Mandal, Sri Sathya Sai Dist. ...Petitioner
And
Nil ...Respondant

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై నెంబరు కేసులో మైనర్లు అయిన 1.బి.శాలిని, 2.బి.అశ్వింత్ నాయక్, 3. బి.అర్జున్ నాయక్ లకు సంబంధించిన ఆస్తిని Mortgage చేయుటకు పర్మిషన్ కొరకు పై కోర్టులో అర్జీ దారురాలు అర్జీ దాఖలు చేసి యున్నారు. సదరు కేసు 15/12/2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైె ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగ గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు అర్జీదారురాలు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.

SCHEDULE

Property situated within Anantapuramu District, in RD of Hindupuramu and SRD of Kadiri, Kadiri Mandal, within Malakalavemula Village polam area limits and the property particulars are as follows:
Babu: Govt Dry: **S.No.**356, **A.C.**6.64 eee Paiki **A.C.**3.34 Paiki, **Sq.Yards.**212.66 Paiki, **Sq.Yards.**106.33
Bounded by: EAST :Rastha, WEST :Kadiri-Anantapuramu Road ,NORTH :Site of 13.Ramesh Naik,SOUTH :Site of Maahaboob Basha, Babjan, Noor Mahammad Sardar & others. **Measurements:** EAST- WEST 58-0 FEET OR 17.678 Meters NORTH-SOUTH:16-6 FEETS OR 5.029 Meters **106.33 Square Yards**
Within the above said extent, a house bearing Door.No.4-608 was constructed with the measurements of East-West: 52 feet and North-South: 17 feet.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

B.NALLA REDDY, Advocate,
Anantapuramu. Cell:7702983833

In the court of the IIIrd Addl.Junior Civil Judge, (Excise Court) Ananthapuramu
E.P.No:265/2023 in O.S.No:922/2022

Between:
1.Gangireddy Gari Krishna Reddy
2.N.Venkatanarayana ...Petitioners/D.Hrs
And
Macha Kanthamma ...Respondant/J.Dr

J.Dr §Order 21 Rule 34 CPC Notice

To
Macha Kanthamma W/o Macha Veera Swamy, R/at Saidapuramu Village, kadiri mandal, Sri Sathya sai Dist.

పై నెంబరు కేసులో డిక్రీహోల్డర్ పై డిక్రీ అమలు నిమిత్తం J.Dr §Order 21 Rule 34 CPC Notice క్రింద పై కేసు వేసుకొని ఉన్నందున జె.డి.ఆర్ అయిన మీ హాజరు నిమిత్తం 05/12/2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(By order of the court)

M.SURESH KUMAR,
K.KUSUMA
Advocates, Anantapuramu.
CELL:9441168233

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు పేర్లు నమోదు చేసుకోండి

కలెక్టర్ అరుణ్ బాబు

లోగోలను విడుదల చేస్తున్న కలెక్టర్, తదితరులు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు క్రీడా జట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. క్రీడా పోటీలకు సంబంధించిన లోగోలు కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 15 తేదీ నుండి ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాట్‌మింటన్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 15 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 3వ తేదీ వరకు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలలో పాల్గొనుటకు ఈనెల 27 నుంచి డిసెంబర్ 13వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని చెప్పారు. పోటీలలో పాల్గొనుటకు జిల్లాకు చెందిన 15 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులు అర్హులన్నారు. రిజిస్ట్రేషన్ల నమోదు సమీప వార్డు సచివాలయాలలో వాలంటీర్ ద్వారా నమోదు చేసుకోవచ్చున్నారు. క్రీడలను ప్రోత్సహించడానికి క్రీడ స్ఫూర్తిని పెంచడానికి ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన ప్రథమ, ద్వితియ, తృతియ బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో గెలుపొందిన జట్లకు కూడా బహుమతులు ఉంటాయన్నారు. యువత క్రీడలలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా సాధికారిక సంస్థ అధికారి ఉదయ్ భాస్కర్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, డిపిఆర్ఒ వేలాయుధం తదితరులు పాల్గొన్నారు.

బోయలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

ప్రజాశక్తి పెనుకొండ

శ్రీసత్య సాయి జిల్లాలో తెలుగు దేశం పార్టీ లో ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ వాల్మీకులకు కేటాయించాలని వాల్మీకి బోయలు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద టీడీపీలోని వాల్మీకి నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 లో జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో వాల్మీకి,బోయలకు హిందూపురం పార్లమెంట్ పరిధి లో తెలుగుదేశం పార్టీ టికెట్ల కేటాయింపు చేయాలని కోరారు. పార్టీ గడ్డు పరిస్థితులలో కూడా బోయలు పార్టీ జెండాను మోస్తున్నారన్నారు. ప్రలోభాలకు లొంగకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే తమకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాల్మీకి సాధికార సభ్యులు బెల్లాల చెరువు చంద్ర, టీడీపీ జిల్లా కార్యదర్శి నీరుగంటి చంద్ర, పరిగి మాజీ జెడ్పీటీసీ సూర్యనారాయణ,రొద్దం మండల కన్వీనర్ నరహరి, పెనుకొండ మండల ఉపాధ్యక్షులు బోయ నాగరాజు, రొద్దం చంద్రశేఖర్, బోయ అనీల్, బోయ, వాల్మీకి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ మరమ్మతు పనుల పరిశీలన

ప్రజాశక్తి - మడకశిర రూరల్

మడకశిర పట్టణంలోని 7వార్డులో జరుగుతున్న తాగునీటి పైప్‌లైన్ మరమ్మతు పనులను వైసిపి నాయకులు పరిశీలించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ కుమారుడు జయరాజు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యతులో కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా నాణ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కో కన్వీనర్ నవీన్, చిరురాజు, వాలంటీర్లు నాగేంద్ర, చంద్ర, హరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

రొద్దం : మండలంలోని కంబాలపల్లిలో భక్త కనకదాసు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనుగొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కనకదాసు జయంతి సందర్భంగా జ్యోతుల ప్రదర్శన నిర్వహించారు.

పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

మండల పరిధిలోని కోట్లపల్లి, పెడబల్లి గ్రామాల్లో అంతర్జాతీయ శాస్త్రవేత్తలు సోమవారం పర్యటించారు. లావోస్ పీడీఆర్, భారత్, కెన్యా, జింబాబ్వే, సెనెగల్, బుర్కినా ఫావో, ట్యునీషియా, పెరూ (మొత్తం 8) దేశాలకు చెందిన 60 మందితో కూడిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ఇతర వాటాదారులు 'ద్వైవార్షిక విరామం ప్రతిబింబం'లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో ఏపీసీఎన్ఎఫ్ ప్రాజెక్టు ద్వారా అమలవుతున్న ప్రకతి వ్యవసాయ కార్యక్రమాలను అర్థం చేసుకోవడానికి జిల్లాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా జిల్లాలో పర్యటించిన బందంలో టెల్మా సిబాండా , పీడాడ్ అలెజాంద్రా పరేజా కాబ్రెజోస్, సారా కేట్‌జోన్స్, బెర్నార్డ్ ట్రియోంఫే, ఏంజెలా నవరైట్-క్రూజ్, , క్రిస్టోఫర్ జేమ్స్ కెటిల్, మార్సెలా క్వింటెరో, లిసా పుచ్స్, పాట్రిక్ అల్ గుంజిరి వ్రోక్కాస్, స్మిత కష్ణన్, మార్టిన్ ఓచింగ్ ఓలు , అలెజాంద్రా ఆర్స్‌లు ఉన్నారు. తొలుత బెంగళూర్ నుంచి పెడబల్లి చేరుకొన్న అంతర్జాతీయ శాస్త్రవేత్తలు పెడబల్లిలోని పి. గిరి నాయక్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అనంతరం కేశవ రెడ్డి గృహ ఆవరణంలో ఏపీసీఎన్ఎఫ్ అధికారులు డెమో పద్ధతిలో ద్రవ, ఘన జీవామృతం తయారీ విధానం తో పాటు బీజామతం తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శామ్యూల్ ఆనంద్, సీనియర్ సలహాదారులు జి. మురళీధర్, ప్రాంతీయ సమన్వయ కర్త వెంకట్ రావు, థిమాటిక్ లీడ్ సురేష్, లోకేష్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రమణా రెడ్డి జిల్లాకు చెందిన ప్రాజెక్టు సిబ్బంది నరేంద్ర, రమేశ్, శాకప్ప, భార్గవ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, నిరుపేదలు

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి గోరంట్ల రూరల్

90 రోజుల్లో ఇళ్లు పథకం కింద నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకులు పెద్దన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన 150 మంది నిరుపేదలతో కలసి మండల పరిధిలోని పాలసముద్రం గ్రామ సచివాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల పేరుతో ప్రచార ఆర్భాటం తప్ప ఎక్కడా కూడా స్థలాలు కేటాయించలేదని విమర్శించారు. పాలసముద్రం గ్రామంలోనే ఇళ్లు లేని పేదలు 150 మంది గృహాల కోసం దరఖాస్తు చేసుకోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. వీరందరికీ తక్షణం ఇళ్ల స్థలాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, నిరుపేదలు పాల్గొన్నారు.

కరాటేలో 'పురం' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం

3వ ఓపెన్ నేషనల్ లెవల్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో హిందూపురం విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కరాటే మాస్టర్ ఫైరోజ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఫైరోజ్ మాట్లాడుతు కర్నాటక రాష్ట్రం చిక్కబళాపుర సమీపంలోని పాటీల్ పార్క్ కన్వెంక్షన్ హాల్‌లో ఆదివారం ఎఎస్ గోజుర్యు కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో హిందూపురం నుంచి వివిధ పాఠశాలలకు చెందిన కరాటే విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇందులో 9 మంది బంగారు పతకాలు, 8 మంది విద్యార్థులు వెండి పతకాలు సాధించగా, ఏడుగురు కాంస్య పతకాలు సాధించారన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో కరాటే మాస్టర్ ఫైరోజ్, తదితరులు

సమస్యల వలయంలో మల్బరీ రైతులు

చాకీ సెంటర్ లేక ఇబ్బందులు

ప్రజాశక్తి - మడకశిర రూరల్

మల్బరీ రైతులు సమస్యల వలయంలో చిక్కుకున్నారు. స్థానికంగా చాకీ సెంటర్ (పట్టుపురుగుల గుడ్లు ఉత్పత్తి కేంద్రం) లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో నియోజకవర్గంలోని జమ్మల బండ గ్రామంలో చాకీ సెంటర్ నిర్వహించేవారు. ఈ సెంటర్‌ద్వారా పట్టుపురుగులను రైతులకే అందించేవారు. దాదాపుగా 15 నుండి 20 మంది వరకు ఉపాధి కూడా పొందేవారు. గత ప్రభుత్వంలో రైతులకు 50 శాతం ఇన్సెంటివ్ కూడా దక్కేది. అయితే 2019లో చాకి సెంటర్ ఎత్తివేయడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పక్కనే ఉన్న కర్నాటక ప్రాంతంలో పట్టుపురుగులను తెచ్చుకుంటున్నారు. గతంలో ఎక్కువ మంది రైతులు సి బి ఉపయోగించేవారని ఇప్పుడు ఎక్కువగా హైబ్రిడ్ వాడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం ఎఫ్ -1 డ్రైనేజ్ తయారీ కేంద్రాలు పలమనేరు, పెనుకొండలో మాత్రమే ఉందన్నారు. సిబికి కుప్పం మాత్రమే సెంటర్ ఉందని రైతులు చెబుతున్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చాకి సెంటర్‌ను చాకి సెంటర్ జమ్మలబండలో పున : ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. ఈ సమస్యపై ఎడి బి .గోవిందప్పను వివరణ కోరగా మల్బరీ పాలిటేషన్ తగ్గడమే ప్రధాన కారణమన్నారు.రిక్రూట్మెంట్ లేకపోవడం క్రాస్ బెడ్ తగ్గిపోవడం నిధులు లేకపోవడంతోనే రైతులకు ఇన్సెంటివ్ తగ్గడంతో చాకీ సెంటర్ మూసివేసారని తెలిపారు.

ఆందోళన చేస్తున్న రైతులు

దారి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి గోరంట్ల

మండలంలోని బూదిలి తండా సమీపాన పోతులప్ప పల్లి పెద్దిరెడ్డిపల్లి గ్రామాలకు వెళ్లే దారిని మూసివేయడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఈసమస్యను పరిష్కరించాలని బూదిలి రైతులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తండా సమీపాన సమీప పొలాల రైతు భాషాసాబ్ కుమారులు దారిని మూసివేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఎన్నో ఏళ్ల నుండి ఉన్న దారిని మూసివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. దారి సమస్య పరిష్కరించాలని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ రంగనాయకులకు అందజేశారు.

చురుకుగా కళ్యాణమంటపం నిర్మాణ పనులు

ప్రజాశక్తి - మడకశిర

నియోజకవర్గ పరిధిలోని కాలువేపల్లిలో చేపట్టిన కళ్యాణ మండపం నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో లక్ష్మీ రంగనాథ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కళ్యాణమండపం పనులు చేపట్టారు. దాతల సహకారంతో ఇప్పటివరకు దాదాపు రెండు అంతస్తుల వరకు నిర్మాణపు పనులు వేగంగా జరిగాయి. దాతలు భక్తులు సహకారంతో కళ్యాణమటపం నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీరంగప్ప, ఎస్ తిమ్మప్ప, రాజన్న, బండి రమేష్, కాంతరాజు, రంగప్ప తదితరులు తెలిపారు.

'జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి'

ప్రజాశక్తి - కొత్తచెరువు

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి అని వైసిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కొడపగానిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, ఆయన కుమారుడు చక్రధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లడానికి వై ఎ పి నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యను అధికారులకు చెబుతున్న మహిళలు

తాగునీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు

ప్రజాశక్తి మడకశిర

నియోజకవర్గం పరిధిలోని రొల్ల మండలం కొటకార్లగుట్ట ఎస్సీ కాలనీవాసులు తాగునీటి కోసం రోడ్డెక్కారు. స్పందించిన ఎంపీడీవో గ్రామాన్ని సందర్శించి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ఆ గ్రామంలో ఏడు బోర్లు వేశారని అయితే వాటిలో నీరు రాలేదని చెప్పారు. ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తామని అధికారులు హామీ ఇవ్వటంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని గాంధీ నగర్‌కు చెందిన నరేంద్ర సోమవారం మృతిచెందాడు. మృతుని అంత్యక్రియలకు కుటుంబసభ్యులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో స్పందించిన తారక్ చైత ట్రస్ట్‌కు సమస్యను సామాజిక విద్యావేత్త సంధ్యారాఘవకు తెలిపారు. స్పందించిన సంధ్యా రాఘవ మృతుని కుటుంబసభ్యులకు రూ .10, 500 అందజేశారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు సంధ్యా రాఘవకు, తారక్ చైత ట్రస్ట్‌కు కతజ్ఞతలు తెలిపారు.

'టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి '

ముదిగుబ్బ : టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం మండలంలోని కొండగట్టుపల్లి పంచాయతీలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల పాల్గొన్నారు. పి.కొట్టాల, కోటిరెడ్డిపల్లి, దేవరగుడిపల్లి గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్తూ టీడీపీ మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.ఈసదర్భంగా గ్రామాల్లో సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : టిడిపి అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలోని అంశాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వివిధ వార్డులలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొడ్డెప్ప, నాయుడు, టిఎన్‌టియుసి నాయకులు పాపా రెడ్డి, నరసింహులు, నాగరాజు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

గుడిబండ : మండల పరిధిలోని వీరజ్జన పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి జయరామరెడ్డి తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారేగౌడ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో విఆర్ఎ మృతి

కొత్తచెరువు : మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి విఆర్ఎ నీరుగట్టి నరసింహులు (60) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ రామాంజనేయరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దహన సంస్కారాలకు తక్షణమే 25 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నారాయణప్ప, విఆర్ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, విఆర్ఎలు చిన్నయ్య,పెద్దన్న, శివప్రసాద్, సాయి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి : బత్తలపల్లి రెవెన్యూ గ్రామపరిధిలోని గంటాపురం గ్రామంలో వరి పంటకోత ప్రయోగాలను నిర్వహించినట్లు ఎఎస్ఒ డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ తెలిపారు. గంటాపురం గ్రామంలో నాగ తేజ సాగుచేసిన వరి పంటలో మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి పర్యవేక్షణలో మండల గణాంకశాఖ అధికారి డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ, హసీనాబేగం పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ ప్రయోగాలకు ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి జిల్లా కోఆర్డినేటర్ చంద్రమోహన్ హాజరయ్యారు.

ఎయిడ్స్‌పై అవగాహన

హిందూపురం : ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఎయిడ్స్ కౌన్సిలర్ విమల అన్నారు. వరల్డ్ ఎయిడ్స్ డే వారోత్సవంలో భాగంగా సోమవారం పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో చైతన్య రూరల్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మురళీ మోహన్, ల్యాబ్ టెక్నీషియన్ సరిత, చైతన్య సంస్థ ఎంఇఎ నవీన్ కుమార్, ఎఎన్ఎంలు శ్రీలక్ష్మి, భారతి, జయమ్మ, లలిత, ముంతాజ్, గాయత్రి, సన్నిరమ్మ పాల్గొన్నారు.

సిప్ అబాకస్‌లో 'పురం' విద్యార్థుల ప్రతిభ

హిందూపురం : జాతీయ స్థాయిలో సిప్ అకాడమి వారు ఆదివారం తెలంగాణ రాష్ట్రం షంషాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి సిప్ అబకాస్ పోటీలలో హిందూపురం సిప్ అకడామి విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. ఈ పోటీల్లో 32 మంది హిందూపురం విద్యార్థులు పాల్గొనగా ఇందులో 23 మంది వివిధ స్థాయిలో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించినట్లు సిప్ అబకాస్ నిర్వహకులు మాలతీ కిశోర్ తెలిపారు.

ఘనంగా కార్తీక వన భోజనాలు

ప్రజాశక్తి- చిలమత్తూరు

స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ సతీమణి నందమూరి వసుంధర ఆధ్వర్యంలో చిలమత్తూరు మండలం కనుమ లక్ష్మినరసింహ స్వామి దేవాలయం వద్ద కార్తీక వన భోజనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మినరసింహ స్వామికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల నలమూలల నుండి వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అంబికా లక్ష్మినారాయణ, నందీశప్ప, అశ్వర్థప్ప, రామాంజి, బేకరి గంగాధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి : కార్తీక శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని కనుమ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద రెడ్డి సామాజిక వర్గం వారు సోమవారం రెడ్ల వన భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సామాజికవర్గం వారు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

కక్ష సాధింపుతోనే షోకాజ్ నోటీసులు

పుట్టపర్తి రూరల్: ప్రభుత్వం కక్ష సాధింపుతోనే ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు జారీ చేసిందని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. ఎస్‌టియు పుట్టపర్తి రీజియన్ ప్రాంతీయ సమావేశం పుట్టపర్తి ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు జి. రామ్మోహన్ మాట్లాడుతూ ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో ఉపాధ్యాయులకు ఇస్తున్న షోకాజ్ నోటీసులు కక్ష సాధింపు చర్యలుగా ఉన్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ కోనంకి చంద్రశేఖర్ మాట్లాడుతూ సిపిఎస్ జిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ రీజియన్ సమావేశంలో పుట్టపర్తి రీజియన్ పరిధిలోనిపుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల మండల కమిటీలను ఎన్నుకున్నారు.

జర్నలిస్టులందరికీ ఉచితంగా ఇళ్ల స్థలాలివ్వాలి

ధర్మవరం టౌన్ : అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఉచితంగా ఇంటి స్థలం కేటాయించాలని రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం ధర్మవరం నియోజకవర్గ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జివి. నారాయణ, నెట్టెం మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ధర్మవరం పట్టణంలో పాత్రికేయులు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో రమేష్ రెడ్డికి అందజేశారు. ర్యాలీ, నిరసన కార్యక్రమానికి సిపిఎం, సిపిఐ నాయకులు ఎస్‌హెచ్.బాషా, నామాల నాగార్జున, ముసుగుమధు తదితరులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి రాంప్రసాద్, గ్రందే శ్రీనివాసులు, అజయ్ నాయుడు, గంటపార నాగరాజు, ఓబులపతి, మాలగుండ్ల శ్రీకాంత్, చింతారమణి తదితరులు పాల్గొన్నారు.